క్లుప్తంగా

సైబర్ నేరాలపై అవగాహన



రేగోడ్: సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ పోచయ్య

రేగోడ్(మెదక్): మండలంలోని ప్యారారం గ్రామంలో బుధవారం ఎస్ఐ పోచయ్య సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరస్తులు ఎన్నిసార్లు ఫోన్లు చేసినా.. స్పందించకూడదని, మొబైల్ నంబర్‌లకు వచ్చిన ఓటీపీలు కూడా గుర్తుతెలియని వ్యక్తులకు చెప్పకూడదని సూచించారు. మొబైల్ ద్వారా ఆన్‌లైన్ గేమ్ ఐపీఎల్ ఆడుతూ నష్టపోకూడదని తెలిపారు.

సద్దుల సంబరాలకు ఏర్పాట్ల పరిశీలన

నర్సాపూర్: పట్టణంలో సద్దుల బతుకమ్మ సంబరాలకు ఏర్పాట్లను మున్సిపల్ ప్రతినిధులు బుధవారం పరిశీలించారు. మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, కౌన్సిలర్లు సురేష్, యాదగిరి, రాంచందర్, అర్చకుడు హరి ప్రసాద్ తదితరులు పట్టణంలోని శివాలయం, పిల్లల పార్కు తదితర ప్రాంతాల్లో బతుకమ్మ ఆడడానికి ఏర్పాట్లను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం బతుకమ్మలు చెరువులో నిమజ్జనం చేసేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, లైటింగ్ ఏర్పాటు చేయాలని వారు మున్సిపల్ సిబ్బందికి సూచించారు.

ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పథసంచలన్



ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు

పెద్దశంకరంపేట(మెదక్): రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మండల కేంద్రంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పథసంచలన్ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ మెదక్ విభాగ్ కార్యావాహ నాగభూషణం మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా పర్యావరణ ప్రముఖ్ రవివర్మ, జిల్లా భౌద్ధిక్ ప్రముఖ్ తోట రవీందర్, బీజేపీ మండలాధ్యక్షుడు కోణం విఠల్, శ్రావణ్, ఆర్ఎస్ఎస్ ఖండ కార్య సభ్యులు జైహింద్‌రెడ్డి, సీతారం, సర్వేశ్వర్, సతీష్‌గౌడ్, మధు, క్రాంతీలాల్, శ్రీహరి, విశ్వేశ్వర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

'అనుమతులు ఇవ్వం'

మనోహరాబాద్(తూప్రాన్): చెరువులు, కుంటలు, బఫర్ జోన్‌ల్లో ఎలాంటి కట్టడాలకు అనుమతులుండవని తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని శివారులో ఓ కుంట వద్ద అధికారులు చేపడుతున్న సర్వే పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని 91 చెరువులు, కుంటలకు సర్వే చేపట్టి ఎఫ్టీఎల్, బఫర్‌జోన్‌లను పరిధి ఏర్పాటు చేసి, వాటి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయిస్తున్నామన్నారు. వీరి వెంట సర్వే అధికారుల, ఇరిగేషన్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

చైర్‌పర్సన్‌కు సన్మానం



జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నర్సాపూర్: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్‌గా నియమితులైన సుహాసినిరెడ్డిని పలువురు కాంగ్రెస్ నాయకులు బుధవారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో శివ్వంపేట నాయకులు శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్, రమేశ్‌గౌడ్, కమల తదితరులు ఉన్నారు.

క్షేత్రస్థాయిలో పర్యటన



కసాన్‌పల్లిలో డ్రమ్ సీడర్ వ్యవసాయం గురించి వివరిస్తున్న సెహాల్ ప్రతినిధులు

చేగుంట(తూప్రాన్): మండలంలోని కసాన్‌పల్లి గ్రామంలో మహిళా రైతుల క్షేత్రస్థాయి పంటల పరిశీలన సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రోగ్రాం లీడ్ వాణి మాట్లాడుతూ.. డ్రమ్ సీడర్‌తో వేసిన వరిపంటలతో పెట్టుబడి తగ్గింపు గురించి వివరించారు. అన్ని గ్రామాల్లో డ్రమ్ సీడర్‌తో వరి పంటను వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు అవినాష్, విజయ్, శ్రవణ్, పోతాన్‌పల్లి, కసాన్‌పల్లి గ్రామాల రైతులు పాల్గొన్నారు.



పెద్దశంకరంపేటలో..



చిలప్‌చెడ్(నర్సాపూర్): అమ్మవారి సన్నిధిలో భక్తులు

నమస్తే శారదాదేవి..

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా బుధవారం వేడుకల్లో భాగంగా ఆలయాల్లో అమ్మవారిని సరస్వతీదేవి రూపంలో అలంకరించారు. ఆయా గ్రామాల్లో ప్రతిష్ఠించిన అమ్మవారి మండపాల్లోని అమ్మవార్ల వద్ద చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు.



టేక్మాల్(మెదక్): బొడ్మట్‌పల్లిలో సామూహిక అక్షరాభ్యాసం



చిన్నశంకరంపేట(మెదక్): కొర్విపల్లిలో సరస్వతిమాతగా దర్శనమిచ్చిన దుర్గామాత



చేగుంట(తూప్రాన్): ఇబ్రహీంపూర్ దేవీ పూజల్లో ఆలయ ధర్మకర్త కిషన్‌రావు



అల్లాదుర్గం(మెదక్): రెడ్డిపల్లిలో దుర్గామాత పూజల్లో సీఐ రేణుకారెడ్డి



నర్సాపూర్: సరస్వతీ మాతగా దర్శనమిస్తున్న అమ్మవారు



పెద్దశంకరంపేట(మెదక్): వీరోజిపల్లిలో పూజల్లో పాల్గొన్న భక్తులు



కొడిపల్లి(నర్సాపూర్): వెంకటాపూర్(బి)లో దుర్గాదేవి మండపం వద్ద చిన్నారులకు అక్షరాభ్యాసం

సిగ్నల్స్ పనిచేయక ఇబ్బందులు



సిగ్నల్స్ పని చేయకపోవడంతో అడ్డగోలుగా వెళ్తున్న వాహనదారులు

నర్సాపూర్: పట్టణంలోని చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. నర్సాపూర్ చౌరస్తాలో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ నిర్వహణ సరిగా చేపట్టడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. సిగ్నల్స్ కొన్ని నెలలుగా పని చేయడం లేదు. ఇటీవల మున్సిపల్ అధికారులు మరమ్మతులు చేయించినప్పటికీ వారం రోజులకే అవి మళ్లీ పాడవడంతో ట్రాఫిక్ సమస్య మొదటికొచ్చింది. సిగ్నల్స్ పని చేయనందున వాహనదారులు వారిష్టమున్నట్లు వెళ్లడంతో రోడ్డు ప్రమాదాలు జరిగి పలువురు గాయాలపాలైన ఘటనలు ఉన్నాయి. సిగ్నల్స్ మరమ్మతులు చేయించాలని వాహనదారులు కోరుతున్నారు. ఈ విషయమై ఎస్ఐ లింగంతో ప్రస్తావించగా.. సిగ్నల్స్ మున్సిపాలిటీ అధికారులు నిర్వహించాల్సి ఉంటుందని, పాడైపోయిన సిగ్నల్స్‌ను మరమ్మతులు చేయించాలని మున్సిపల్ అధికారులకు సూచించామని చెప్పారు. మరమ్మతుల విషయాన్ని మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్‌కు చెప్పగా.. త్వరలోనే మరమ్మతులు చేయిస్తామని వివరించారు.

తపస్ జిల్లా కార్యదర్శిగా మల్లేశం



చిన్నశంకరంపేట(మెదక్): తపస్ జిల్లా కార్యదర్శిగా నార్సింగి మండలం నర్సంపల్లి పెద్ద తండా పాఠశాల ఉపాధ్యాయుడు మల్లేశంను నియమించినట్లు తపస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్లం, లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యలపై కృషి చేస్తానన్నారు. ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండడంతో పాటు తపస్ బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా



చిలప్‌చెడ్‌లో కల్యాణలక్ష్మి లబ్ధిదారులతో ఎమ్మెల్యే సునీతారెడ్డి, నాయకులు

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి

చిలప్‌చెడ్(నర్సాపూర్): నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టమొచ్చినా అందుబాటులో ఉంటానని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. బుధవారం ఆమె చిలప్‌చెడ్ రైతువేదికలో అర్హులైన వారికి కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ముసాద్దిక్, డిప్యూటీ తహసీల్దార్ సింధూజ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అశోక్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, సొసైటీ వైస్ చైర్మన్ రాంచంద్రారెడ్డి, నాయకులు రాజేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, దుర్గారెడ్డి, గోపాల్‌రెడ్డి, అనంతరామాగౌడ్, రాకేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

మనోహరాబాద్(తూప్రాన్): ప్రభుత్వపథకంలో భాగంగా వచ్చిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి వచ్చిన చెక్కులను అందజేశామన్నారు. కార్యక్రమంలో డీటీ కౌషిక, ఆర్ఐ దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ పండుగకు నిధులు కేటాయించని ప్రభుత్వం

కౌల్పారం(నర్సాపూర్): తెలంగాణలో అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగను నిర్వహించలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి ఆరోపించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో 76 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ గఫార్ మియా, ఆర్ఐ ప్రభాకర్, తాజా మాజీ ఎంపీపీ మంజుల, మాజీ సర్పంచ్‌లు, గోదావరి, పాల్గొన్నారు.

ముమ్మరంగా బీజేపీ సభ్యత్వ నమోదు



బీజేపీ సభ్యత్వ నమోదు చేస్తున్న నాయకులు

కొడిపల్లి(నర్సాపూర్): బీజేపీ సభ్యత్వ నమోదు ముమ్మరంగా జరుగుతోందని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ రమణారావు తెలిపారు. బుధవారం మండలంలోని రాజిపేట, కొట్టాల, భుజిరంపేట, దేవులపల్లి గ్రామాలలో ఆన్‌లైన్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీజేపీ సభ్యత్వానికి మంచి స్పందన ఉందన్నారు. పీఎం మోదీ సిద్ధాంతాలకు జనం ఆకర్శితులవుతున్నారని సభ్యత్వానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగభూషణం, లక్ష్మణ్, సతీష్, సాయి, నాగరాజు, కృష్ణ, మధు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలి మెడలో నుంచి బంగారు గొలుసు తస్కరణ

నర్సాపూర్: వృద్ధురాలు మెడలో నుంచి బంగారు గొలుసు చోరీ చేసిన సంఘటన శివ్వంపేట మండలంలోని మగ్దూంపూర్‌లో చోటు చేసుకుంది. ఎస్ఐ మహిపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మగ్దూంపూర్ గ్రామానికి చెందిన సత్యమ్మ మంగళవారం మధ్యాహ్నం తన ఇంట్లో ఉన్న సమయంలో అదే గ్రామానికి చెందిన కాశబోయిన ప్రశాంత్ ఇంట్లోకి వచ్చి ఆమె మెడలోని రెండు తులాల బంగారు గుండ్లను తెంపుకొని పారిపోయాడు. దీంతో బాధితురాలి కుటుంబ సభ్యులు శివ్వంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ చెప్పారు.

ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలి



ర్యాలీగా వెళ్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మెదక్ కలెక్టరేట్: ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాల నియామకాలు చేపట్టారని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే వర్గీకరణ చేపట్టాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మెదక్‌లో నిరసన తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు యాదగిరి, మురళి, శేఖులు, సామేల్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు మాధవి మాదిగ పాల్గొన్నారు.

దాడులకు పాల్పడితే కఠిన చర్యలు

తహసీల్దార్ రజనికుమారి హెచ్చరిక



మాట్లాడుతున్న తహసీల్దార్ రజనికుమారి

రామాయంపేట(మెదక్): బాణామతి అనుమానంతో దాడులకు, కుల బహిష్కరణకు పాల్పడితే.. కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రజనికుమారి హెచ్చరించారు. ఇటీవల మండలంలోని ప్రగతి ధర్మారం గ్రామంలో బాణామతి పేరిట దంపతులపై దాడికి పాల్పడ్డ దృష్ట్యా బుధవారం మండలంలోని గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో హాజరై ఆమె మాట్లాడుతూ... గ్రామంలో కుల బహిష్కరణ జరిగినట్లు తమకు ఫిర్యాదు అందిందని, దీనితో పాటు మంత్రాల అనుమానంతో గ్రామంలో కొందరు భయాందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ఎస్ఐ బాలరాజు మాట్లాడుతూ.. బాణామతి పేరిట ఎవరైనా హద్దులు దాటితే ఊరుకోమని హెచ్చరించారు. మంత్రాల పేరిట అమాయకులను వేధింపులకు గురిచేయడం తగదని ఎస్ఐ సూచించారు.

అక్రమంగా తరలిస్తున్న బియ్యం పట్టివేత



టేక్మాల్‌లో బియ్యాన్ని సీజ్ చేసిన అధికారులు

టేక్మాల్(మెదక్): అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని సీజ్ చేసినట్లు ఎస్ఐ రాజేశ్ అన్నారు. బుధవారం మండలంలోని బొడ్మట్‌పల్లి వద్ద 161హైవేపై పోలీసులు తనిఖీలో భాగంగా హైదరాబాద్ నుంచి మహారాష్ట్రకు వైపు వెళ్తున్న టీఎస్09 యూసి1260 నంబర్ గల టాటా ఏసీ వాహనాన్ని పట్టుకున్నట్లు తెలిపారు. వాహనంలో అక్రమంగా దాదాపుగా 35 క్వింటాళ్ల బియ్యం బస్తాలు ఉన్నాయని ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో సీజ్ చేసినట్లు తెలిపారు. సీజ్ చేసిన వాహనాన్ని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సాయిశ్రీకాంత్ ముందు సీజ్ చేసి, బియ్యం బస్తాలను పాపన్నపేట వెంకటేశ్వర రైస్‌మిల్‌లో భద్రపరిచినట్లు తెలిపారు. ఇందులో ఏఎస్ఐ దయానంద్ తదితరులు ఉన్నారు.

సూచిక బోర్డుల ఏర్పాటు



నర్సాపూర్ హైదరాబాద్ జాతీయ రహదారిపై సూచిక బోర్డు ఏర్పాటు చేస్తున్న లింబాద్రిరావు

నర్సాపూర్: రోడ్డు ప్రమాదాలను నివారించాలన్న ఆలోచనతో రహదారులపై ఓ వ్యాపారి పలు చోట్ల సూచిక బోర్డులు ఏర్పాటు చేయించారు. కొడిపల్లి మండలం కంచన్‌పల్లికి చెందిన వ్యాపారి లింబాద్రిరావు కొత్తపేటలో రైసుమిల్లు వ్యాపారం చేస్తున్నారు. నర్సాపూర్ – హైదరాబాద్ రహదారిపై కొండాపూర్ సమీపంలో జరుగుతున్న ప్రమాదాలను గమనించి సంబధిత శాఖ అధికారులకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరినా ప్రయోజనం లేదు. దీంతో ఆయన స్వయంగా బోర్డులు ఏర్పాటు చేసే పనులు బుధవారం చేపట్టారు. పలు చోట్ల ప్రమాదాలు జరిగే ప్రాంతంలో నెమ్మదిగా వెళ్లాలనే సూచిక బోర్డు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సూచిక బోర్డులతో వాహనదారులకు ఎంతో కొంత మేలు జరిగితే చాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

రామ రామ రామ ఉయ్యాలో..

బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం నర్సాపూర్, శివ్వంపేటలోని వివిధ కూడళ్లు, ఆలయాల వద్ద అందంగా పూలతో పేర్చిన బతుకమ్మలు ఒక్కచోట పేర్చి మహిళలు బతుకమ్మ ఆటలాడుతూ పాటలు పాడారు. అనంతరం చెరువుల్లో వాటిని నిమజ్జనం చేశారు.



నర్సాపూర్‌లో బతుకమ్మలకు పూజలు చేస్తున్న ఎంపీడీఓ, మహిళా ఉద్యోగులు



శివ్వంపేటలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మహిళలు

క్రీడలతో మానసికోల్లాసం



విజేతలకు బహుమతులను అందిస్తున్న ఎమ్మెల్యే

కౌల్పారం(నర్సాపూర్): క్రీడల ద్వారా మానసికోల్లాసం చేకూరడంతో పాటు స్నేహభావం పెంపొందుతుందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కోనాపూర్ గ్రామంలో గ్రామస్థాయి సీజన్-3 కబడ్డీ పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ క్రీడా పోటీలు మండల బీఆర్ఎస్ యువత అధ్యక్షుడు సంతోష్‌రావు సౌజన్యంతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దసరా సెలవుల్లో విద్యార్థులు, యువత టీవీలకు, సెల్‌ఫోన్లకు అతుక్కుపోయి శారీరకంగా, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కార్యక్రమంలో మండల తాజా మాజీ ఎంపీపీ మంజుల, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మల్లేశం, కోనాపూర్ మాజీ సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నల్లాల నిర్వహణపై అవగాహన

నర్సాపూర్: గ్రామ పంచాయతీల్లో పనిచేసే మంచినీటి సహాయకులకు బుధవారం మిషన్ భగీరథ అధికారులు నల్లాల నిర్వహణ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ పథకం డీఈఈ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. మంచి నీటి సహాయకులకు నాలుగు రోజుల శిక్షణలో భాగంగా బుధవారం ఇంటి నల్లాల నిర్వహణ, పైపులైన్, వాల్వ్‌లు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మంచినీటి సరఫరా పైపులైన్ మరమ్మతు చేయాల్సి వస్తే వెంటనే మరమ్మతులు చేయాలని, లేనిపక్షంలో తాగు నీరు కలుషితమై ప్రజలు అస్వస్థతకు గురవుతారని, నీటి సరఫరాలో అశ్రద్ధ వహించరాదని సూచించారు. కార్యక్రమంలో ఏఈ లక్ష్మీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ



మున్సిపల్ సిబ్బందికి దుస్తులు అందజేస్తున్న చైర్మన్ జితేందర్‌గౌడ్ దంపతులు

రామాయంపేట(మెదక్): పట్టణంలోని మున్సిపల్ సిబ్బందికి బుధవారం మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, సౌమ్య దంపతులు తమ సొంత నిధులతో దుస్తులు అందజేశారు. దీంతో కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య, నీటి సరఫరా, రెవెన్యూ, విద్యుత్, ఇంజనీరింగ్ సిబ్బంది చైర్మన్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.